# సుందరమ్మ

శ్రీమతి కం. రంగనాయకమ్మగారు

"దీండుంప తెగా, ఏమిటమ్మా తెల్లారకముందే ఆరంభించేవు రొసరొసలూ?"

"నావి రొసరొసలా- యావన్నా గాని? అంటే అనగూడదు కాని చేశే పనులు చూస్తూవుండడానికా మనసొప్పదు. నోరునొక్కుకొని ఎంతకాలం పడివుండడం యావన్నా గాని?"

"ఏమిటమ్మా, అడిగిందానికి సమాధానం చెప్పకుండా ఏమిటో అఘాయిత్యం చేస్తావూ? ......దాన్ని లేపి కాస్త కచ్చికా తాటాకూ తెచ్చిపమ్మనూ!"

"కచ్చికా తాటాకూనా? ఒకబంట్రోతునన్నా పెట్టుకో! ఎవరికి చెప్పమంటావు! హాయ్యో! ఆమాత్రం పుణ్యంగూడానా? మారమ్మ సుగవానీ, శేరమ్మ పెద్దమనిసీ, అత్తకత్తెరా చెప్పలగంపా అన్న శాస్త్రం ఊరికే పుట్టిందా బాబూ!"

"దాన్ని లేపవమ్మా అంటే ఏమిటో పుట్టూ పూర్వోత్తరాలు చదువుతావేమిటే? దీండుంప తెగా."

"ఎవళ్లను లేపనూ?- ఎక్కడుందని లేపనూ? యావన్నా గానీ? ఎప్పుళ్లేచిందో! లేడికి లేచిందే ప్రయాణం. మట్టసంగా పుస్కావుప్పా, కాఫీ చేసుకొంది- ఆయింతా టింగురంగా అని సుష్టుపూర్తిగా మెక్కింది. ఆస్వరాజ్యంకుర్రాళ్లని వంటేసుకుని పరుగో పరుగు. చేత జెండా పట్టుకొని- ప్రీకటింగుట! నా శ్రాద్ధమట! పాత్రలన్నీ యెక్కడి వక్కడే వదేశి- కడగన్నా లేదు- వెళ్లింది. భయమా భక్తా? సిగ్గా యెగ్గా? సిగ్గువిన్నా నాడే విడిచేశింది. ముత్తెమంత సిగ్గువిడిస్తే ముల్లోకాలు యేలవచ్చు. యావన్నా గాని. ఆవిడికి యిల్లూ వాకిలీ పట్టిందీ?...శ్యో...దారిలో తగలేయకపోతే కాస్త అనంట తగలేశి పోరాదూ ఈ రాటాన్ని? పొద్దున లేచి యెవరిమొగం చూచానో రాట్నం కట్టుకొని బోర్లాబొక్కలా పడాను. ఆ సంబరంలో ఆవిడకి యావన్నా తోస్తుందా? ఆవుపన్యాసాలూ, ఆ స్వరాజ్యగీతాలూ, ఆమీటింగులూ అస్తమానం ఇదీ వాలకం! ఏంజెప్పనూ? ఎవరినోట వినబోయినా సుందరమ్మగారే, ఎక్కడచూడబోయినా సుందర్మగారే, యావన్నా గానీ! ఆడదానికి కాస్తసిగ్గన్నావుండాలి- కాస్తవెరపన్నా వుండాలి. ఒంట బట్టందానికి ఒకరు చెబితే వస్తుందా? చెప్పినమాటా కట్టినచద్దీ యెంతకాలముంటుంది? యావన్నా గానీ! కొంపలో మొగుడన్నవాడున్నాడుగదా- తానిలా విడబడి తిరుగుతూంటే యెవరేమనుకుంటారో అన్న లజ్జాభీడియమూ ఆమనిషికి కోశాన్నైనావుందంటావా? ఉండేమనిషైతే యిాలా తెగించి తైతక్కలాడుతుందా...యావన్నా గాని?"

"దీండుంప తెగా. ఈ స్వరాజ్య మద్దగోలంటూ ఒకటొచ్చి కొంపతీస్తోందిగదా?"

"తవ్వేస్తూందా? గుణం చేస్తూందా! తాతముత్తాతలనాటినుంచివుండే ఈ గ్రామకరణీకం కాస్తా వూడగొట్టించడానికి దాపరమైంది ఈమహాతల్లి. యావన్నా గానీ, ఆమాటన్నా తప్పే. స్వరాజ్యమంటే నాకు కిట్టదని నవ్వాడిపోనుగుంటారు. తామంతా తెచ్చి వెలగబెడతారుగా! యావన్నా గానీ! చూడకపోతావా ఈ పాపిష్టి కళ్లతోటి?"

"నీవు శేకలేయకమ్మా, మాయేడుపులేవో మే మేడుస్తామూ. దీండుంప తెగా!"

"ఏడవటానికే వచ్చింది ఈజాతర. అక్షరాల యేడవటానికే. వవ్వడానికొచ్చిందనుకున్నావుకావును ఈఅల్లరిబాజా! యావన్నా గానీ. కుట్టి పెట్టినా నానోరు అవకుండావుండదు. దాన్నికాస్తఅదుపూ ఆగ్గెలో పెట్టలేకుండావున్నావు. ఈపేళో రేపో పంపిస్తారు దాన్ని గోదావరిస్తానానికి. చూడు నామాటఖాయం- ఖాయం ముమ్మాటుకీఖాయం. యావన్నా గాని."

"ఆదేమిటి వినుదుకోంతిరగడమోబాబూ- నేనూచూశాను ఆడవాళ్లని. ఈలాంటి బిడెం విడిచినదాన్ని కిక్కడాచూల్లేదు. మాకాలాన్నయెన్న దేనా యెరుగుదుమా? అమారాజు యాదాదెప్పిని - యేవన్నా గాని- అమ్మయ్యో! నిలిచిమాట్లాడి యెరుగుదువా? హాయ్యో! నారాతరాళ్లబడ్డట్టేవుంది! ఏమిఅభాజనబ్బదుకురా, రాముడూ! అమారాజు జబ్బులోవున్నప్పుడు-పట్టుపూలరైక తొడుక్కుందామని యెంతోమనసైంది. ఎవరే మనుకుందురోఅని నాకునేనే బుద్ధిచెప్పుకున్నాను. మానాభిమానాలులేకపోయినాక బదికీ ప్రయోజనమేమిటి? యేవన్నా గాని. ఇవాళ్లబదికి యింటివెనకచచ్చిన పామైలైంది"

"దీందుంపతెగా-అనుకుంటేలాభమేమిటమ్మా. అనుభవించాలి. తీరాలి!"

"నేనుఅనేది ఆమాటే! యేవన్నా గాని- నూనుపేపర్లదాకా యెక్కిందిగదా! దీనిమైశారా! అదేలా పోలేదొమెవడిగ్గావాలి? పెదవికిమించిన పన్నైంది. సరిపోయింది. కరణంరామప్ప పెళ్లామంటూ మోగిపోతూ వుంటే నావొళ్లునిలువుగాభగ్గని మండిపోతోంటుంది. యేవన్నా గాని! దెయ్యాలొచ్చేయి. యిప్పటికీనాకు పరాయిమొగాళ్లతో మాట్లాడాలంటే ప్రాణంచచ్చిపోతుంది. ఆమొగాళ్లతో పీఢలెంటాగంతులేస్తూ వెడుతుంటుందిగదా! దీనిపిగ్గుచితకా! యేవన్నాకాని. కాడెడ్లుంటోడాయె కంచెబీడాయెనన్నట్లు ఆపీలాయమ్మా, ఈలక్షమ్మా, ఆరామమ్మాపోగడ్డారు. వారియిచ్చారచ్చా-వారాడింది ఆట పాడింది పాట. యేవన్నాఅంటే చెడ్డదాన్ని-గయ్యాళిగంపనూను. తానుమూసినముత్తెం—పాసినపగడం. గుట్టుగావున్నకొంపకి యేమిలిప్పలొచ్చేయిరా!...రాముడూ!...రాముడు..."

"దీందుంపతెగా - కరిణీకం ఊడేదిగాక ఉన్నఆకాస్తకొంద్రకూ నీటిసదుపాయంకూడా రద్దుచేస్తారట! ఇంట్లోఈకుమ్మ! బయట అకుంపటి! వంట్లోచూస్తే దిక్కుమాలినరోగం! ఊళ్లో నానా అల్లరీనీ! దుర్యోగాలన్నీ ఒక్కమాటేపట్టేయి చివరరోజుల్లో. అమ్మా! ఆకావడిపెట్టెలో ఇస్త్రీచేసినతుండు ఈలా పారవేస్తావ్!"

"ఇంకాతుండేటిటే? నీబట్టలూ తనబట్టలూ పెళ్లినాడుపెట్టినఊదాజరీచీరతోసహా కార్యంనాటి కాశీకోకతోగూడా చీదాగాలగలేశిందిగాదుట్రా! ఏవిటేఅంటే అవిసీమగుడ్డలు వాటిని ముట్టనేనాముట్టగూడదు అది దేశద్రోహం మనం ఒడుక్కొని నేసుకొని కట్టుకోవాలిగాని అంటూబూకరించింది. యేవన్నా గాని."

"ఒద్దోదేముడా అనిమొత్తుకొన్నానా? విన్నావా? తెచ్చికంతానికి ఉరేశావు. దక్షిణాదిపిల్లలు మన కణిగుండరమ్మా అనికూడకొట్టుకున్నాను. ఇప్పుడేడిస్తే ప్రయోజనమైనాఉందా? అరవయ్యోపడిపడ్డ నాకిప్రుడు పెళ్లేమిటి? రెండువేలరూపాయిలు అచ్చొడీలు పుచ్చపువ్వులల్లేపోశాను శుల్కం.-దీందుంపతెగా. ఎవరేనా నవ్వి పోతారుకూడాను."

"అన్నీ తెచ్చిపెట్టింది నేనేనాయనా! నూనుపేపర్లు తెప్పించమన్నదీ నేనే - నవలాలు తెప్పించి యిమ్మన్నదీ నేనే-నాటకాలకంపమన్నదీ నేనే-మీటుంగులకుపంపమన్నదీ నేనే-సంగీతాలుచెప్పించమన్నదీ నేనే-సినీమాలకు వెంటపెట్టుకొని వెళ్లమన్నదీనేనే-అంతానేనే- నేనుబదికుండబట్టే ఇంతఅనిష్టంచుట్టుకున్నది; కొంపకి! అమారాజుకళ్లముందు నేనుపోరాదు? పాపిష్టిదైవం నన్నుగానకపోవడమేమిటీ-యేవన్నా గానీ- అరవయ్యోపడిలోపెళ్లాడినవారులేరా? సుఖపడ్డవారులేరా? ఈమాయదయోగం మనకేపట్టాలి! వేలెడుమెలక వుడితే వంశాంకురం నిలుస్తుందని మురిశానుగాని ఈలా యేకుమేకై ఊరూఉగమూ యేకంచేశే మహామారి దాపరిస్తుందనుకున్నానా?"

"దీందుంపతెగా - ఉరొచ్చిపడ్డదికదా! తనకు తోచదూ - ఒకరుచెబితే వినదూ - ప్రతిదానికి పెంకిపట్టూ!"

"చెవిలో వినేమచ్చితే ఇకలేందేవిటీ! ఆకమలాదేవిని చూడు? కవిత్వాలురాస్తుందీ-ఉపన్యాసాలు యిస్తుంది-రాటప్పాటలుపాడుతూ స్వరాజ్యంవాళ్లలాగు ఊరేగుతుంది-రాజభక్తిగీతాలుపాడుతూ ఉపన్యాసాలిస్తుంది-కద్దరుకడుతుంది-ఇమిటేషన్ సిల్కులు కడుతుంది-సమయానుకూలంగా సంచరిస్తోంటుంది. మనిషి అంటే అలావుండాలి-అవిణ్ణిచూస్తే ముచ్చటేస్తుంది. నిజంగా-యేవన్నాగాని-చూచావ్ అబ్బాయ్, ఆగంగారావుగార్ని-సర్కారులో పెద్దఉద్యోగంచేస్తున్నాడు. ఇంటిల్లపాది కద్దరేకదా! ఆయనస్వయంగా నూలు వడుకుతాడు గాంధీగారంటే యెంతో భక్తి ఆయనకు. కాని బయటుకేంవన్నా కనబడతాడా? బదకనేర్చిన వారి మోస్తరదీ తనకుమాల్నిధర్మం-మొదల్చెడ్డబేరం యెక్కడేనావుందీ? పాడయ్యేవాణ్ణి బాగుచేసేవారూ-బాగుపడేవాణ్ణి పాడుచేశేవారువున్నారా?-యేవన్నాగానీ! ఏంవిటోవచ్చింది మాయప్రళయం - ఎల్లాతెల్లారుతుందో ఈకాపరం.!"

"ఊళ్లోకూడా అల్లరిగావుందిటమ్మా! ఇళ్లసోదాలు చూస్తున్నారుట-లాటీల్తోబాదుతున్నారుట-అరెస్టులు జరుగుతూనేవున్నాయిట-మనకూపడుతుందేమో ఆయోగంకూడాను-ఆస్వరాజ్యపుస్తకాలేంవిటో నెదకితీసి పిడకలకుచ్చలోనేనాదాచు-దీందుంపతెగా."

"ఏంవిటమ్మా ఆసణుగుడూ?"

"సణక్కపోతే యేంచెయ్యమంటావు? ఎవర్నంటే యెవరుపడతారు? నిన్నంటేనీవు చాటుచ్చుకుంటావు-దాన్నంటే అది చీపురుచ్చుకుంటుంది. ఏం పొయ్యేగాలంచెప్పూ! ఈవాసననూనెసీసా పట్టనడింట్లో దార్లోవడేశివెళ్లింది. అంటేకోపాలొస్తాయి. యేంవన్నాగాని. వాకు కళ్లుకనబడతాయా బండలా? నీసాడు నూనే నేలపాలైంది. ఎల్లాపలాములైయేది అలాఅవుతూండాలి, నానార్థాలా నష్టాలకుకష్టాలకు గురిపడ్డాం. శనేశ్వరుడు-యేంవన్నాగాని-నెత్తినికూచోని, బాగాచెప్పుతో కొడుతున్నాడు. నాఘటంకాస్తాజారిందంటే నీవు చాలాకష్టాలుపడతావని అమారాజా ఘంటకొట్టినట్లు చెబుతుండేవారు. ఏస్వర్గంలో వున్నారో! యేంవన్నాగాని-హోరా! నాబతికినబతుక్కి ఇప్పుడొచ్చినకడగళ్లకి-ఏంవనుకోను! ఏదిక్కుమాల్ని దేవుళ్లతో మొరెట్టుకోను?"

"సరే! ఇకవూరుకో-శుక్రవారప్పూటాకళ్లనీళ్లెందుకు రాలుస్తావ్-దీందుంపతెగా!-ఎవరోవస్తూన్నారు. ఆపాడుంకాయ ఈలాగిరాటెయ్—"

## వ్యాసములు వ్రాయువారికి

గృహలక్ష్మికి వ్యాసములు వ్రాయువారు కొంచము మార్జినువదలి కాగితమునకు ఒక ప్రక్కననే సిరాతో విడివిడి అక్షరములతో వ్రాయవలెను. పెన్సిలుతో వ్రాయబడినవియు కాగితమునకు రెండుప్రక్కల వ్రాయబడినవియునగు వ్యాసములు చేకొనబడవు. వ్యాసములను గూర్చి ప్రత్యుత్తరములు కోరువారు రిప్లయికార్డు వ్రాయవలెను. వ్యాసములు వాపసుకోరు వారు తపాలాబిళ్లలు పంపవలెను. వ్రాయు ప్రతిలేఖయందును తమ చిరునామా పూర్తిగ నిచ్చుచుండవలయును.

—సంపాదకుడు

203